# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 4 ఫిబ్రవరి 2025 | పేజీలు 8


సర్వే నెం.120/24లో అక్రమ సీసీరోడ్డుకు ఇరువైపులా మట్టి నింపిన తాజా చిత్రం..



2024 నవంబర్‌లో మట్టినింపిన కబ్జాదారులు తాజా చిత్రం..

- దుండిగల్ దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120/24 ప్రభుత్వ భూమిలో సడిపి నిధులు దుర్వినియోగం..
- భవిషత్తు కబ్జాల కోసం నిర్జన ప్రదేశంలో సిడిపి నిధుల సీసీరోడ్డుపై ఆనాడే 'పెన్ పవర్' కథనం..
- "పెన్ పవర్" ఊహించి హెచ్చరించిందే 2024లో నిజమైంది.. భారీగా మట్టినింపిన కబ్జాదారులు..
- 2022లో తహశీల్దార్ భూపాల్ విధుల్లో (ప్రభుత్వ భుమిలో) "సిడిపి" నిధుల సీసీరోడ్డు నిర్మాణం..
- 2024లో తహశీల్దార్ మతీన్ విధుల్లో రోడ్డుకు ఇరువైపులా మట్టి నింపిన కబ్జాదారులు..
- 2024 నవంబర్‌లో 'పెన్ పవర్' వార్తాతో అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా నేటికీ చర్యలు శూన్యం..
- తహశీల్దార్‌ల బదిలీలతో కొద్దికొద్దిగా కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ స్థలం..! కాపాడేది ఎవరు..?
- ఈ "సిడిపి" నిధుల దుర్వినియోగంలో పంచాయతీ రాజ్ "ఏఈ,డిఈ"లే కీలక సూత్రదారులు..?

2022 జనవరిలో ఇలా పనులు చేస్తున్న.. ఫైల్ ఫోటో..




2022 జనవరిలో ,రెవెన్యూ అధికారులు పనులు నిలిపివేసి దారికి అడ్డంగా కందకం తవ్విన.. ఫైల్‌ఫోటో..




# సర్వే నెం. 120 ప్రభుత్వ భూమిలో..!

# "సిడిపి" నిధుల సీసీరోడ్డుపై చర్యలేవి..?

## 2022 నుండి "పెన్ పవర్" దినపత్రికలో వరుస కథనాలు వచ్చినా..! ముడుపులకే ప్రాధాన్యత..!

2022 ఫిబ్రవరిలో అధికారులకు సవాలుగా కబ్జాదారులు సీసీరోడ్డు నిర్మాణం పూర్తి.. ఫైల్‌ఫోటో.




**సిడిపి నిధులు దుర్వినియోగం పార్ట్-2**

**మాధవ్ పత్తి..మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఫిబ్రవరి 3:**

నియోజకవర్గం అభివృద్ధి నిధుల (సిడిపి) మంజూరులో అధికారులు గుడ్డిగా సాంక్షన్ చేస్తున్నారు..కొందరు తప్పుడు అధికారుల ప్రతిపాదనల్లో "ప్రభుత్వ భూమిని" పేర్కొనకుండానే.. క్షుణ్ణంగా పరిశీలించకుండానే, నిధులు మంజూరు చేస్తున్నారని స్పష్టమవుతుంది.. ఇందుకు ముడుపులే కారణమని ఆరోపణలు వస్తున్నాయి.. అనాలోచిత నిర్ణయాలతో భారీ మొత్తంలో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నాయి.. ప్రభుత్వాలు మారుతున్న, అధికారులు, నాయకుల దోపిడీ మాత్రం యధావిధిగా కొనసాగుతుందని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. గాజులరామారం విషయంలో అధికారుల నిర్లక్ష్యం మాత్రమే ఉంది.. కానీ దుండిగల్ గండిమైసమ్మ మండలంలో అధికారుల బరితెగింపు, ప్రజాప్రతినిధుల ప్రమేయంతో "సిడిపి-ఎస్‌డిఎఫ్" నిధులతో కబ్జాదారులకి సీసీరోడ్లు వేయడం గమనార్హం.. ఈ వ్యవహారంలో స్థానిక తహశీల్దార్‌లతో పాటు, జిల్లా కలెక్టర్‌ల ప్రమేయం ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.. 2022 ఫిబ్రవరిలో తహశీల్దార్ కార్యాలయం ఎదురుగానే, ప్రభుత్వ భూమిలో సీసీరోడ్లకి సిడిపి నిధులు దుర్వినియోగం పరచి, భవిష్యత్తు కబ్జాలకు పునాదులు వేస్తున్నారని "పెన్ పవర్" దినపత్రికలో ప్రత్యేక కథనాలు ప్రచురించింది..! అయినప్పటికీ దున్నపోతు మీద వర్షంపడిన చందంగా అధికార యంత్రాంగం వ్యవహరించారు.. ఎవరి వాటా వారు పుచ్చుకుని, 2022 ఫిబ్రవరిలో సర్వే నెం.120/24 ప్రభుత్వ నిర్జన ప్రదేశంలో సీసీరోడ్డు నిర్మించి మూడేళ్ళు గడిచినా నేటికీ చర్యలు శూన్యం..!

-2లో

# కొన్ని విషయాలు ఇప్పుడే అందరితో పంచుకోలేం

## 'ఎమ్మెల్యేల రహస్య భేటీ' వార్తలపై జగ్గారెడ్డి



- సమయం, సందర్భం వచ్చినప్పుడు చెబుతామన్న జగ్గారెడ్డి
- రాహుల్ గాంధీ చెప్పినప్పటి నుంచి పార్టీ అంతర్గత విషయాలపై మాట్లాడలేదని వెల్లడి
- ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇబ్బందులు ఉంటాయని వ్యాఖ్యలు

-3 లో

# 'పంచాయతీ'ల కంటే ముందే 'ప్రాదేశిక' ఎన్నికలు

హైదరాబాద్ పెన్ పవర్: స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి, నేలకొండపల్లి, ఖమ్మం గ్రామీణం, తిరుమలాయపాలెం మండలాల పార్టీ కార్యకర్తలు, నాయకులతో సోమవారం కూసుమంచిలోని తన క్యాంప్ కార్యాలయంలో అంతర్గత సమావేశాలను నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కంటే ముందే జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు ఉంటాయని కార్యకర్తలకు తెలిపారు. పక్షం రోజుల్లోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని చెప్పారు.

-3 లో



# సర్వే నెం.120 ప్రభుత్వ భూమిలో..! "సిడిపి" నిధుల సీసీరోడ్డుపై చర్యలేవి..?

















అధికారులు అత్యుత్సాహంతో వేసిన రోడ్డు.. మ్యాప్‌లో ప్రభుత్వ భూమి స్పష్టంగా..

## 2024 నవంబర్‌లో సీసీరోడ్డుకు ఇరువైపులా మట్టినింపిన కబ్జాదారులు..

రెవెన్యూ అధికారుల చేతివాటానికి హద్దులేకుండా పోతోంది.. 2022 ఫిబ్రవరి నెలలో అక్రమంగా ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు వేస్తున్నారని "పెన్ పవర్" దినపత్రికలో వార్తా కథనంతో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోలేదు.. దారికి అడ్డంగా కందకం తవ్వి వదిలేశారు.. ప్రస్తుతం 2024 నవంబర్ నెలలో తప్పుడు సీసీరోడ్డుకు ఇరువైపులా కబ్జాదారులు వందలాది టిప్పర్‌ల మట్టినింపినా స్థానిక రెవెన్యూ అధికారులు నిద్రావస్థలో ఉన్నారు.. ఈ కబ్జా వ్యవహారం మరెక్కడో కాదు.. దుండిగల్ తహశీల్దార్ కార్యాలయం ఎదురుగానే చోటు చేసుకోవడం, రెవెన్యూ అధికారుల చేతివాటానికి నిదర్శనం.. మట్టి నింపారని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా మట్టిని తొలగించ లేదు.. కబ్జాదారులపై చర్యలు తీసుకోలేదు..

- మొదటి పేజి తరువాయి

దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 120/24 ప్రభుత్వ భూమి, తహశీల్దార్ కార్యాలయానికి ఎదురుగానే ఉంటుంది.. 2022 జనవరి నెలలో కబ్జాదారులు సీసీరోడ్డు పనులు ప్రారంభించారు..! ప్రభుత్వ స్థలంలో కబ్జాదా రులు అక్రమంగా సీసీరోడ్డు వేస్తున్నారని "పెన్ పవర్" దినపత్రికలో వచ్చిన వార్తా కథనానికి స్పందించిన అప్పటి తహశీల్దార్ భూపాల్ ఆదేశాలతో ఆర్ఐ శ్రీలక్ష్మి పనులు నిలిపివేశారు.. అయినప్పటికీ కబ్జాదారులు బరితెగించి, ప్రభుత్వ బోర్డును తొలగించి సీసీరోడ్డు నిర్మాణానికి సిద్ధంకాగా..! వెంటనే ఆర్ఐ శ్రీలక్ష్మి లోపలికి టిప్పర్ వాహనాలు వెళ్ళకుండా అడ్డంగా కందకం, తవ్వారు.. దీంతో కబ్జాదారుల ప్రత్యేక పెన్నిధి, అక్రమార్కులకు ఆపద్భాదవుడు, ప్రముఖ ప్రజాప్రతినిధిని పదిమంది అక్రమార్కులు కలిసిన విషయం వివరించారు.. సదరు పెద్దమనిషి కబ్జాదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాల్సింది పోయి.. వెంటనే ఓ పథకం వేశారు.. అదేసమయంలో సర్వే నెంబర్ 120 లోని సాయిపూజా కాలనీకి కేటాయించిన "సిడిపి" నిధుల సీసీరోడ్డు ఉన్నందున.. ఎవరైనా డిగితే ఈ పేరు చెప్పమని సదరు ప్రజాప్రతినిధి సలహా ఇచ్చినట్లు పదిమంది అక్రమార్కుల్లో ఒకరు, విషయం లీక్ చేశారు.. ఇంకేముంది చకచకా సీసీరోడ్డు పూర్తిచేశారు.. అప్పటి దుండిగల్ రెవెన్యూ అధికారులకి అసలు విషయం తెలిసినా..! ప్రశ్నించిన వారికి కలెక్టర్‌కి లేఖ పెట్టామని "నిప్పుల మీద నీళ్ళు చల్లినట్లు" దాటవేసే ధోరణితో సమాధానం ఇచ్చారు.. నేటికీ చర్యలు తీసుకోలేదు, భవిష్యత్తు కబ్జాలకోసం ముందస్తు సీసీరోడ్డు వేసినట్లు అప్పుడే కాదు..! ప్రస్తుత కలెక్టర్ పరిశీలించినా అలాగే ఉంది.. సిడిపి నిధులతో అధికారుల చేతివాటం ఏవిధంగా ఉందో ఎవరైనా పరిశీలిస్తే తెలిసిపోతుంది..

**ఇప్పటికైనా మేడ్చల్ జిల్లా కలెక్టర్ స్పందించి, సర్వే నెం.120/24 ప్రభుత్వ భూమిలో, భవిష్యత్తు కబ్జాలకు వేసిన సీసీరోడ్డును తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.. సిడిపి నిధుల వినియోగంపై అవగాహన లేని అధికారులపై చర్యలు చేటదటాలి.. స్థానిక రెవెన్యూ అధికారులకు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమ సీసీరోడ్లు వేయకూడదని, నిబంధనలు తెలియజేస్తే బాగుండేది.. ప్రభుత్వ భూమి కబ్జాలకై సిడిపి నిధులు మంజూరు చేయకుండా, పంచాయతీరాజ్ అధికారులకు కనీస అవగాహన కల్పిస్తే బాగుంటుంది..**

## సిడిపి నిధుల పేరుతో.. ప్రభుత్వ స్థలంలో సీసీరోడ్డు..

2022లో సర్వే నెం.120/24 ప్రభుత్వ భూమి కబ్జా చేయడానికి, కబ్జాదారులు ప్రజాప్రతినిధితో కలిసి సిడిపి నిధులు సాంక్షన్ అంటూ పంచాయతీ రాజ్ అధికారి సీసీరోడ్డు వేసినట్టు అప్పట్లో రెవెన్యూ అధికారుల సమాధానం.. కానీ ప్రభుత్వ స్థలంలో సీసీరోడ్డు వేయాలంటే తహశీల్దార్ అనుమతి తీసుకోవాలి.. సమాచారం అయినా ఇవ్వాలి, ఈ రెండూ చేయలేదని తమకు తెలియదని, ఆర్ఐ శ్రీలక్ష్మి తెలిపారు.. తామే పనులు నిలిపివేసి, దారికి అడ్డంగా కందకం, తవ్వామని తెలిపారు.. రాత్రికి రాత్రే సీసీరోడ్డు వేశామని కావాలంటే ఏఈ నాగేశ్వరరావును అడగమని చెప్పారు.. అయినప్పటికీ రెవెన్యూ నుండి జిల్లా కలెక్టర్‌కి విషయాన్ని నివేదించామని, కలెక్టర్ ఆదేశాలు వచ్చాక చర్యలు తీసుకుంటామని అప్పటి ఆర్ఐ శ్రీలక్ష్మి సమాధానం చెప్పారు.. మూడేళ్ళుగా చర్యలకి కలెక్టర్ ఆదేశాలు లేకపోగా కొత్తగా మట్టినింపడ విశేషం..

## 2022లో ప్రభుత్వ నిర్జన ప్రదేశంలో సీసీరోడ్డు..!

నియోజకవర్గం అభివృద్ధి నిధుల (సిడిపి)పై కనీస అవగాహన లేకుండా అధికారులు సీసీరోడ్డు వేశారా..? సిడిపి నిధుల కేటాయింపు స్థానిక ఎమ్మెల్యే సిఫార్సులతో పంచాయతీరాజ్ శాఖకి ప్రతిపాదనలు పంపిస్తారు.. ప్రతిపాదనలను క్షుణ్ణంగా పరిశీలించి, స్థల పరిశీలన చేసి, అవసరమైన పనులకు నిధులు సాంక్షన్ చేయాలి.. కానీ అధికారులు తమ చేతివాటానికే ప్రాధాన్యత ఇస్తున్నారని సర్వే నెం.120/24 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డుతో స్పష్టమైంది.. కనీసం 30 శాతం ప్రజలు నివసించే ప్రాంతాలకు మాత్రమే సిడిపి నిధులు మంజూరు చేయాలి.. కానీ కబ్జాదారులు భవిషత్తు కబ్జాలకై, అధికారులకు చేతులు తడిపి, ఎక్కడో సాయిపూజ కాలనీలో ప్రజలకు కేటాయించిన సీసీరోడ్డును, నిర్జన ప్రదేశంలో రోడ్డును వేశారు.. అయినా నేటికీ చర్యలు లేవు..








- డి.పోచంపల్లి సర్వేనెంబర్ 120 ప్రభుత్వ స్థలంలో రోడ్డు నిర్మాణానికి యత్నం..
- ప్రభుత్వ హెచ్చరిక బోర్డును కూడా తొలగించి రోడ్డుకు చదును..
- గండిమైసమ్మ దుండిగల్ తహశీల్దార్ ఆదేశాలతో పనులు అడ్డుకున్న సిబ్బంది..
- అవసరం లేకున్నా కబ్జా చేయడానికే రోడ్డు నిర్మాణానికి తెర..
- రెవెన్యూ అధికారులు అప్రమత్తం లేకపోతే కబ్జా చేసే అవకాశం..
- దుండిగల్ గండిమైసమ్మ మండల ఆఫీసు వద్దనే జరగటం గమనార్హం..

-3లో

ప్రభుత్వ భూమిలో.. రోడ్డు నిర్మాణమా..?

గతంలో ఫెన్సింగ్ వేయడాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు..

120లో రోడ్డు నిర్మాణానికి రెడీగా ఉంచిన యంత్రాలు,కూలీలు

పెన్ పవర్ www.penpower.in 11-01-2022 TELANGANA MAIN & ROUNDUP EDITIC




అధికారులు ఆపినా..దర్గా రోడ్డు నిర్మాణము..





పెన్ పవర్ తెలంగాణ రౌండప్
కలెక్టర్ సారూ..! ఈ కబ్జాల కథేంటి..?


పెన్ పవర్ తెలంగాణ రౌండప్ మంగళవారం 8 ఫిబ్రవరి 2022 పేజీలు :8

అధికారులు ఆపినా.. దర్గా రోడ్డు నిర్మాణము..

గండిమైసమ్మ 120లో సిడిపి నిధులతో రోడ్డు నిర్మాణం..

- గతనెల 11న రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న రెవెన్యూ అధికారులు..
- నెల తిరగక ముందే అదే రోడ్డు నిర్మాణ పనులు పూర్తి..
- అధికారుల తీరుపై స్థానికుల్లో విస్మయం..
- అప్పుడు ఎందుకు ఆపారు..?ఇప్పుడు ఎందుకు పూర్తిచేశారని ప్రశ్నలు..
- రోడ్డు నిర్మాణానికి ఎన్‌ఓసి ఇవ్వలేదంటున్న రెవెన్యూ శాఖ..
- నాడు ఫెన్సింగ్ పనులు విఫలం..నేడు రోడ్డు నిర్మాణంతో సుఖాంతం..

పెన్ పవర్ www.penpower.in 08-02-2022 TELANGANA MAIN & ROUNDUP EDITION - 08 Feb 2022 - Page 1

# రాజీవ్ స్వగృహ అపార్ట్ మెంట్ ప్లాట్లు, ఓపెన్ ప్లాట్ల వేలానికి ప్రభుత్వం సన్నాహాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదాయంపై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం పెట్టింది. త్వరలోనే హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్ ఇళ్లను వేలం వేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఫిబ్రవరి నెలాఖరు నాటికి రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ నుంచి ఆస్తుల వేలం ద్వారా కనీసం 2 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాజీవ్ స్వగృహ అపార్ట్ మెంట్ ప్లాట్లు, ఓపెన్ ప్లాట్ల వేలానికి సిద్ధమైంది సర్కార్. గ్రేటర్ లోని బండ్లగూడ, నాగోలు, పోచారం, గాజులరామారం, జవహర్‌నగర్.. ఖమ్మం, వికారాబాద్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్ ఇళ్లను వేలం వేయనుంది. చట్టబద్దంగా ఎలాంటి వివాదాల్లేని ఆస్తులను వేలం వేయనుంది. వేలం ద్వారా వచ్చే ఆదాయాన్ని ఇందిరమ్మ ఇళ్ల పథకానికి వినియోగించనున్నట్లు సమాచారం. వివరాల ప్రకారం.. 760 ఫ్లాట్లు అమ్మకానికి ఉన్నట్లు తెలుస్తోంది. బండ్లగూడలో 159, పోచారంలో 601 ఉన్నాయి. దాదాపు 350 ఎకరాల్లో 1342 ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. ఈ ప్లాట్లు చందానగర్, కుందనపల్లి, కవాడపల్లి, కుర్మల్‌గూడ, బహదూర్‌పల్లి, గాజులరామారం, గద్వాల్, అల్లాపూర్, తొర్రూరులో ఉన్నాయి. అదనంగా వేలంలో 36 అసంపూర్తిగా కట్టిన టవర్స్ కూడా ఉన్నాయి.

గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC), హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (HMDA).. ఇతర జిల్లాల పరిధిలోని ప్రాంతాలకు ఒక్కొక్కటి చొప్పున మూడు కమిటీలను ఆస్తులను అంచనా వేయడానికి ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఇటీవల సిఫార్సులను ప్రభుత్వానికి అందించింది. ఈ క్రమంలోనే వేలానికి సిద్ధమవుతోంది ప్రభుత్వం.

# వసంత పంచమి: మహా కుంభమేళాలో 2 కోట్ల మంది అమృత స్నానాలు



**హైదరాబాద్ పెన్ పవర్:**యూపీ ప్రయాగ్ రాజ్ లో మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. మౌని అమవాస్య రోజున జరిగిన తొక్కిసలాట తర్వాత ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో మళ్లీ భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఫిబ్రవరి 3న సోమవారం బసంత్ పంచమీ(వసంత పంచమి) మూడో అమృత స్నానం సందర్భంగా త్రివేణి సంగమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. త్రివేణి సంగమం దగ్గర 2 కోట్ల మంది భక్తులు పవిత్ర స్నానాలు చేశారు. ఫిబ్రవరి 3 సాయంత్రం 4 గంటల వరకు గంగా, యమునా , పౌరాణిక సరస్వతి సంగమం దగ్గర సుమారు రెండు కోట్ల మంది భక్తులు పుణ్య స్నానం చేశారని యూపీ సర్కార్ తెలిపింది. రాత్రి వరకు దాదాపు ఐదు కోట్ల మంది యాత్రికులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపింది. జనవరి 13న మహా కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి మొత్తం 34.97 కోట్ల మంది భక్తులు వచ్చారని వెల్లడించింది.

ఇప్పటివరకు

మౌని అమావాస్య రోజున అత్యధికంగా ఒకేరోజు ఎనిమిది కోట్ల మంది భక్తులు సంగమంలో స్నానాలు చేశారు. మకర సంక్రాంతి (జనవరి 14)నాడు 3.5 కోట్ల మంది.. జనవరి 30 , ఫిబ్రవరి 1 తేదీల్లో రెండు కోట్ల మందికి పైగా భక్తులు, పౌష్ పూర్ణిమ (జనవరి 13) నాడు 1.7 కోట్ల మంది స్నానాలు చేశారు. మూడో అమృత స్నానం సోమవారం (ఫిబ్రవరి3)న రెండు కోట్ల మంది భక్తులు స్నానం ఆచరించారు. మళ్లీ రెండు ప్రత్యేక స్నాన తేదీలు ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహాశివరాత్రి) న వస్తాయి.

# ఫుట్ పాత్‌పై జారిపడ్డ మేయర్ గద్వాల విజయలక్ష్మి

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మికి ప్రమాదం తప్పింది. ఫుట్ పాత్ పై నడుస్తుండగా ఒక్కసారిగా కాలు బెనికి కిందపడిపోయారు. వెంటనే పక్కన ఉన్న వాళ్లు ఆమెను పైకి లేపారు. స్వల్ప గాయమైనట్లు మేయర్ వ్యక్తిగత సిబ్బంది తెలిపారు. అసలేం జరిగిం దంటే.. ఖైరతాబాద్ జోన్ పరిధిలోని పలు సుందరీకరణ పనులు ప్రారంభోత్సవానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు మేయర్ గద్వాల విజయలక్ష్మి పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ హెర్బల్ గార్డెన్ లో చిల్డ్రన్ ప్లే పార్క్ ప్రారంభించారు. పంజాగుట్ట ఫ్లై ఓవర్ సుందరీకరణ పనులు, నాగార్జున సర్కిల్, సోమాజిగూడ జంక్షన్ సుందరీకరణ పనులు ప్రారంభించారు. పంజాగుట్ట నాగార్జున సర్కిల్ దగ్గర బ్యూటిఫికేషన్ పనుల ప్రారంభో త్సవానికి వెళ్తూ నడుస్తుండగా ఒక్కసారిగా కింద పడిపోయారు.

## 'పంచాయతీ'ల కంటే ముందే 'ప్రాదేశిక' ఎన్నికలు

- మొదటి పేజీ తరువాయి

పార్టీల పరంగా జరగాల్సిన ఎన్నికలు కాబట్టి 'బీ'ఫాం ఎవరికి వస్తే వారికి నాయకులు, కార్యకర్తలు అండగా నిలిచి గెలిపించుకోవాలని సూచించారు. వేరే పార్టీ వారిని గెలిపించి హస్తం పార్టీలోకి తీసుకొస్తామంటే తనకు నచ్చదని స్పష్టం చేసినట్లు సమాచారం. ఒకరికి ఎంపీటీసీ అభ్యర్థిత్వం దక్కితే మరొకరికి సర్పంచి అభ్యర్థిత్వం ఖరారవుతుందని, ఇంకొకరికి పార్టీ పదవి వస్తుందని తెలిపారు. సాధ్యమైనంత మేరకు ఎక్కువ స్థానాలు ఏకగ్రీవమయ్యేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ శ్రేణులు వర్గాలుగా విడిపోయి ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తే సహించబోనని హెచ్చరించినట్లు సమాచారం.

# కొన్ని విషయాలు ఇప్పుడే అందరితో పంచుకోలేం

**హైదరాబాద్ పెన్ పవర్:**పార్టీకి చెందిన కొంతమంది ఎమ్మెల్యేలు రహస్యంగా సమావేశమైన అంశంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి స్పందించారు. కొన్ని విషయాలను ఇప్పుడే అందరితో పంచుకోలేమని, సమయం.. సందర్భం వచ్చినప్పుడు చెబుతానని వ్యాఖ్యానించారు. ఈ రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, అయినా పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పినప్పటి నుండి పార్టీ అంతర్గత విషయాలపై తాను మాట్లాడం లేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రులకు స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందన్నారు. అత్యంత ముఖ్యమైతేనే ముఖ్యమంత్రి జోక్యం చేసుకుంటారని ఆయన తెలిపారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వాలనే ఆలోచన ముఖ్యమంత్రికి ఉన్నట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా ఇలాంటి ఇబ్బందులు సహజమే అన్నారు. తాను నిర్ణయం తీసుకునే ప్రొటోకాల్ పరిధిలో లేనన్నారు. పార్టీ పరిధిలో మాత్రమే పని చేస్తానన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీకి గానీ, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు గానీ సలహాలు ఇచ్చే ప్రొటోకాల్ పరిధిలో తాను లేనని తెలిపారు. ప్రభుత్వం బద్నాం కావొద్దు, పార్టీని ఇబ్బంది పెట్టవద్దన్నారు. తమకు నాలుగేళ్ల సమయం ఉందన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పాలనతో పాటు ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే అన్నారు. ఓడిపోయిన వారిని పార్టీ నాయకత్వం చూసుకోవాలన్నారు.

# అవగాహన లేక క్యాన్సర్ బారిన పడుతున్నారు

**హైదరాబాద్ పెన్ పవర్:**నిత్యం ఎన్నో సమస్యలతో మహిళలు పోరాడుతుంటారని అలాంటి వారు సరైన అవగాహన లేకపోవడంతోనే బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ బారిన పడుతున్నారని సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి అన్నారు. గర్భాశయ క్యాన్సర్పై అవగాహన, ఉచిత టీకా డ్రైవ్ కార్యక్రమం జూబ్లీహిల్స్ అపోలో క్యాన్సర్ సెంటర్లో జరిగింది. ఈ కార్యక్రమానికి మీనాక్షి చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ను నిరోధించేందుకు బాల్య దశలోనే ప్రివెంటివ్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని దురదష్టవశాత్తు వాటిపై ఎక్కువ మందికి అవగాహన లేకపోవడం వల్ల వారు ఆ వ్యాక్సిన్లకు దూరమవుతున్నారని అన్నారు. క్యూర్ ఫౌండేషన్, అపోలో క్యాన్సర్ ఆధ్వర్యంలో బాలికలకు ఉచితంగా ఈ వ్యాక్సిన్ వేయడం అభినందనీయమన్నారు. డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ 4వ తేదీన ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని అపోలో ఆస్పత్రి క్యాన్సర్ సెంటర్లో ఫిబ్రవరి నెల మొత్తం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటలకు ఉచితంగా హెచ్పీవీ టీకాలు వేస్తున్నామని తెలిపారు.

## తెలంగాణ ఈఏపీసెట్ షెడ్యూల్ విడుదల...




హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో ఎంసెట్ పూర్తి షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఈరోజు తెలంగాణ ఈఏపీసెట్, తెలంగాణ పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. హైదరాబాద్‌లోని జేఎన్టీయూలో తెలంగాణ ఈఏపీసెట్ 2025 కమిటీ తొలి సమావేశం జరిగింది. అనంతరం వెబ్‌సైట్ దరఖాస్తు స్వీకరణ తేదీలు, పరీక్ష తేదీలను ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. ఈఏపీసెట్ పరీక్షలను జేఎన్టీయూ నిర్వహించనుంది.ఫిబ్రవరి 22 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే 2వ తేదీ నుండి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది.

**పీజీ ఈసెట్ షెడ్యూల్ ఇదే**

తెలంగాణ పీజీ ఈసెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యామండలి ప్రకటించింది. మార్చి 12న నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. మార్చి 17 నుండి 19 వరకు దరఖాస్తులు చేసుకోవాలి. జూన్ 16 నుండి 19 వరకు పరీక్షలు నిర్వహిస్తారు.

**ఐసెట్ పరీక్ష తేదీ విడుదల**

ఐసెట్ 2025 పరీక్ష నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. మే 3వ తేదీ వరకు ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఆన్‌లైన్ పరీక్ష జూన్ 8, 9 తేదీల్లో నిర్వహించనున్నారు.

## బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుంది: బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్



హైదరాబాద్ పెన్ పవర్: బీఆర్ఎస్‌కు పట్టిన గతే త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ విమర్శించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూసి దేశ ప్రజలంతా సంతోషపడుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గత 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి బడ్జెట్ రాలేదని ప్రజలు భావిస్తున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసే కాంగ్రెస్ నేతలు మొదట తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల గురించి మాట్లాడాలని వ్యాఖ్యానించారు. కులగణన సర్వేలో బీసీల జనాభాను తగ్గించి చూపించారని ఆరోపించారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేకత నుంచి దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆయన విమర్శించారు.

## ఆత్మహత్యకు ముందు సహోద్యోగితో తణుకు ఎస్ఐ ఫోన్ సంభాషణ



హైదరాబాద్ పెన్ పవర్:తణుకు రూరల్ ఎస్సై ఆదుర్తి గంగ సత్యనారాయణమూర్తి ఆత్మహత్యకు సంబంధించి మరో కొత్త విషయం వెలుగులోకి వచ్చింది. తుపాకీతో కాల్చుకుని చనిపోయే ముందు మూర్తి తన సన్నిహితుడితో ఫోన్ లో మాట్లాడారు. పోలీస్ డిపార్ట్ మెంట్ కే చెందిన సదరు సన్నిహితుడితో తన సమస్యను చెప్పుకుని కంటతడి పెట్టారు. ఈ సంభాషణకు సంబంధించిన ఆడియో ప్రస్తుతం బయటపడింది. ఇందులో తోటి ఉద్యోగులు ఇద్దరిపై మూర్తి సంచలన ఆరోపణలు చేశారు. తన జీవితాన్ని నాశనం చేశారని, తనకు సంబంధం లేని విషయంలో ఇరికించి ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. విజ్జి (తన భార్య), పిల్లలను తలుచుకుంటే బాధేస్తోందంటూ మూర్తి కన్నీరుపెట్టారు.

ఎలా ఉన్నావంటూ అడిగిన సహచరుడికి రేంజ్ కి రిపోర్టు చేయమని ఆర్డర్ వచ్చిందంటూ మూర్తి చెప్పారు. మళ్లీ ఈ రేంజ్ గొడవేంటని అడగగా.. తనకూ తెలియదని, అక్కడికి వెళ్లలేనని మూర్తి చెప్పారు. రేంజ్ కి రిపోర్ట్ చేయడం తన వల్ల కాదన్నారు. తన మనసు బాగాలేదని, జీవితంపై ఆసక్తి లేదని చెప్పారు. 'నన్ను ఇబ్బంది పెట్టొద్దని ఆ ఇద్దర్ని ఎంతో ప్రాధేయపడ్డాను. కానీ వారు నా జీవితాన్ని సర్వనాశనం చేశారు. సంతోషంగా ఉన్న నా కుటుంబాన్ని ఛిన్నాభిన్నం చేశారు. వారు చేసిన మోసానికి నేను కుమిలిపోతుంటే వారు మాత్రం సంతోషంగా ఉన్నారు. వీఆర్ భీమవరంలోనే కదా అని ఇన్నాళ్లూ ఓపిక పట్టాను కానీ ఇక నా వల్ల కాదు. అక్కడేం జరుగుతుందో నాకు తెలుసు. కృష్ణా జిల్లాకు పంపిస్తారు. ఒక రోజు కూడా నేను అక్కడ ఉండలేను. విజయ, పిల్లలను తలుచుకుంటేనే బాధేస్తోంది' అని మూర్తి చెప్పారు.మూర్తి మాటలు విన్న సహచరుడు పిచ్చిపిచ్చిగా మాట్లాడొద్దంటూ మందలించాడు. పాజిటివ్ గా ఆలోచించాలని, వీఆర్ లో ఎంతోమంది ఉన్నారని, కృష్ణా జిల్లా అయితే ఏమవుతుందని అన్నాడు. కంగారుపడి తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని హితవు పలికాడు. 'నీకు అన్యాయం జరిగింది నిజమే, కానీ చావు దానికి పరిష్కారం కాదు. అది ప్రాణం తీసుకునేంత పెద్ద సమస్య కాదు. నువ్వు లేకుంటే నీ భార్యాపిల్లలను ఎవరు చూస్తారు? ఆ అమ్మాయి (మూర్తి భార్య) కి ముందువెనుక, పుట్టింటికెళ్లి ఏడవడానికి కూడా ఎవరూ లేరు. నువ్వు చూసుకోవడం వేరు, మీ అన్నయ్య చూడడం వేరు. నీ కుటుంబాన్ని ఎవరూ ఆదుకోరు. నువ్వు చనిపోతే ఆ ఇద్దరూ పశ్చాత్తాపంతో ఉద్యోగం వదులుకోరు. ప్రతి సమస్యకు పరిష్కారముంటుంది. పశ్చిమగోదావరిలో నీకు అన్యాయం జరిగింది. జిల్లా మారితే మార్పు వస్తుందేమో ఆలోచించు. సరెండర్ చేశారు సరే వెళ్లి అడుగు. లా అండ్ ఆర్డర్ వదిలేయ్. లూప్ కావాలని అడుగు. అవసరమైతే నేనూ వస్తా. ఈ రోజు రేపు ఐజీ ఉండరు. తర్వాత వెళ్లి మాట్లాడదాం. నా మాట వినకపోతే ఎలా? నువ్వు చచ్చిపోతే నీ కుటుంబానికి న్యాయం జరుగుతుందా?.. నిన్ను నమ్ముకున్న వారి కోసం ఆలోచించు' అని మూర్తి సహచరుడు చెప్పారు. అయితే, నేను వెళ్లలేను, నా వల్ల కావడం లేదంటూ మూర్తి కంటతడి పెట్టారు.

# కొడుకులు కాదురా మీరు: తండ్రి శవాన్ని రెండు ముక్కలు చేయాలంట..



హైదరాబాద్ పెన్ పవర్:తల్లిదండ్రులు చనిపోయాక తలకొరివి పెట్టి పున్నామ నరకం నుండి తప్పించేవాడు కొడుకు అంటుంటారు.. దీన్ని బలంగా నమ్మే మనవాళ్ళు కొడుకు పుట్టాలని ఎంతగానో కోరుకుంటారు. అయితే.. కొంతమంది కొడుకులు బతికుండగానే తల్లిదండ్రులకు నరకం చూపిస్తుంటే.. కొంతమంది చచ్చాక అంత్యక్రియలు కూడా చేయకుండా పున్నామ నరకానికి పంపిస్తున్న ఘటనలు ఈ మధ్య ఎక్కువవుతున్నాయి.. మధ్యప్రదేశ్ లో ఇలాంటి ఘటన చోటు చేసుకుంది.. చనిపోయిన తండ్రి శవాన్ని రెండు ముక్కలు చేయాలంటూ కొడుకులు పట్టుబట్టిన ఘటన మధ్యప్రదేశ్ లోని తికమ్ ఘడ్ జిల్లాలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలిలా ఉన్నాయి.మధ్యప్రదేశ్ లోని తికమ్ గఢ్ జిల్లా లిధోరాతాల్ కు చెందిన 85 ఏళ్ల ధ్యానీ సింగ్ ఘోష్ వయోసంబంధిత సమస్యలు, అనారోగ్యంతో మరణించాడు. తండ్రి బతికుండగా చూసుకున్న పెద్ద కొడుకు దామోదర్ సింగ్ తన తండ్రి అంత్యక్రియలకు ఏర్పాటు చేశాడు. అయితే.. అదే సమయంలో, ఆయన తమ్ముడు కిషన్ సింగ్ తండ్రి మరణవార్త తెలుసుకొని అక్కడికి చేరుకున్నాడు. తండ్రి అంత్యక్రియలు తానే చేస్తానని చిన్న కొడుకు కిషన్ సింగ్ పట్టుబట్టడంతో అన్నదమ్ముల మధ్య వాగ్వాదం మొదలైంది.

తండ్రి బతికినంత కాలం బాగోగులు చూసుకున్నానని.. దగ్గరుండి వైద్యం చేయించానని.. తలకొరివి పెట్టే బాధ్యత తనదేనని పెద్ద కొడుకు దామోదర్ సింగ్ అన్నాడు. అన్న మాటలు ఖాతరు చేయని తమ్ముడు కిషన్ సింగ్.. తండ్రి శవాన్ని రెండు ముక్కలు చేయాలని పట్టుబట్టాడు. ఇది విన్న ఊరి జనం అవాక్కయ్యారు. అన్నదమ్ముల మధ్య గొడవ తారాస్థాయికి చేరడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు ఐదు గంటల హైడ్రామా తర్వాత పెద్ద కొడుకుతో అంత్యక్రియలు జరిపించారు.

# కులగణన సక్సెస్ దమ్మున్టే కేసీఆర్ అసెంబ్లీకి రావాలి

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ వ్యాప్తంగా కుల గణన నిర్వహించిన విషయం తెలిసిందే. ఇప్పటికే కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించారు. దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన కులగణన విజయవంతం కావడంతో.. అన్ని రాష్ట్రాలు సర్వే నిర్వహణపై దృష్టి సారించాయి. తాజాగా బీఆర్ఎస్ పార్టీ కులగణన సర్వేపై విమర్శలు చేస్తున్న నేపథ్యంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించడం జరిగిందన్నారు. కుల గణన నివేదికను ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీకి అందించడం జరిగిందన, పలు అంశాలు చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందన్నారు. తాము ఎన్నికల ముందు చెప్పినట్లుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే పూర్తి చేసిందని, ఇప్పటికీ వివరాలు ఇవ్వనివారు ఎవరైనా ఉంటే వివరాలు అందించవచ్చని మంత్రి పొన్నం సూచించారు. ప్రధాన రాజకీయ పార్టీల పెద్ద నేతలు కూడా సర్వేకు వివరాలు ఇవ్వలేదని, కవిత ఒక్కరే సర్వే బృందానికి వివరాలన్నీ అందించారన్నారు. బీసీలకు న్యాయం జరిగే సమయం వచ్చిందని, దానిని ఎవరు అడ్డుకోవాలని చూసినా ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమానికి అడ్డుపడే శక్తులు ఉంటే వారిని అడ్డుకొని ముందుకు పోవాలని కోరుతున్నట్లు మంత్రి పొన్నం సూచించారు. అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ శ్రేణులు, బీసీ సంఘాలు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతూ అభినందిస్తూ సంబరాలు చేయాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు. నాడు ప్రభుత్వ ఉద్యోగులు



సర్వేల కోసం వస్తే దాడులు చేసి అవమానించారన్నారు. నేడు అదే సర్వే విజయవంతం కావడంతో సైలెంట్ అయ్యారన్నారు. గతంలో మాదిరిగా సర్వేకు సంబంధించిన అన్ని వివరాలను ఫ్రిజ్ లో పెట్టే రకం తాము కాదని, తప్పనిసరిగా అన్ని వివరాలను సమాజం ముందు ఉంచుతామన్నారు. ఇంకా సర్వేపై ఎవరికైనా అనుమానాలు ఉంటే తక్షణం ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, వివరాలు ఇవ్వనివారు ఎందుకు ఇవ్వలేదో కవిత ప్రశ్నించాలని మంత్రి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ రావాలని, తాను కోరుకుంటున్నట్లు, అందుకు ప్రత్యేక ఆహ్వానం ఏమి కానీ అందజేయమని మంత్రి అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే కేసీఆర్ రేపు సభకు హాజరవుతారని.. లేకుంటే వేరేలా ప్రజలు అర్థం చేసుకుంటారన్నారు. సర్వే గురించి సర్వేకు సహకరించని వారు కూడా మాట్లాడడం అర్ధరహితంగా ఉందని, రాష్ట్రంలో 96.9% సర్వే పూర్తిగా జరిగిందన్నారు. మంత్రి పొన్నం కామెంట్స్ ను బట్టి ఇప్పుడు బడా లీడర్స్ చాలా వరకు తమ వివరాలు ఇవ్వలేదని చెప్పవచ్చు. అసలు సామాన్య ప్రజానీకం అందించిన వివరాల ను బడా నేతలు అందించక పోవడం వెనుక పెద్ద మతలబు ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కేవలం సామాన్యులకేనా, ఇప్పటికైనా మారండి.. సర్వే కు మీ వివరాలు అన్నీ ఇవ్వండి అంటూ సోషల్ మీడియా వేదికగా నెటిజన్స్ ఫైర్ అవుతున్నారు.

# ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు

## అమలుపై క్యాబినెట్ సబ్ కమిటీ చర్చ

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సెప్టెంబర్ 12న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా.. వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహ కో చైర్మన్ గా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క (అనసూయ) ఎంపీ మల్లు రవి సభ్యులుగా క్యాబినెట్ సబ్ కమిటీ నియమించడం జరిగింది.

సుప్రీంకోర్టు తీర్పు మేరకు వర్గీకరణ ప్రక్రియను ముందుకు తీసుకుపోవడానికి పైన పేర్కొన్న సబ్ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వం హైకోర్టు మాజీ న్యాయమూర్తి శమీమ్ అక్తర్ ని ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ గా నియమించడం జరిగింది..

కమిషన్ అన్ని విషయాలను కూలంకషంగా



పరిశీలించిన అనంతరం సోమవారం ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ తన నివేదికను సచివాలయంలోని నీటి పారుదల శాఖ మంత్రి ఛాంబర్ లో సబ్ కమిటీకి అందజేసింది. ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ నివేదిక ను సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీ సమావేశమై చర్చించి రాష్ట్ర కేబినెట్ కు సిఫారసు చేయనుంది.

తరువాత రి 4వ తేదీన ఉదయం 10 గంటలకు

జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ పై ఏక సభ్య జ్యూడిషియల్ కమిషన్ మరియు సబ్ కమిటీ సిఫారసులను క్యాబినెట్ లో ప్రవేశపెడుతుంది. తర్వాత అదే రోజు జరిగే శాసనసభ ప్రత్యేక సమావేశంలో వర్గీకరణ పై సబ్ కమిటీ చేసిన సిపసరసుపై లఘు చర్చ జరగనుంది.

## పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. కాలే యాదయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, ప్రకాష్ గౌడ్, డాక్టర్ సంజయ్ కుమార్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, అరికెపూడి గాంధీలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. బీఆర్ఎస్ పార్టీ వేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత రెండో పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా పడింది. పార్టీ ఫిరాయించిన ఏడుగురు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేటు వేయాలని వేసిన మొదటి పిటిషన్‌తో పాటు రెండో పిటిషన్‌ను విచారిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫిబ్రవరి 10న మొదటి పిటిషన్ విచారణతో పాటు రెండో పిటిషన్‌పై విచారణ చేస్తామని తాజా పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

## సినిమాకి వెళ్లడానికి డబ్బులు ఇవ్వలేదని మైనర్ బాలుడు ఆత్మహత్య

**హైదరాబాద్ పెన్ పవర్:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఈదమ్మ గుడి కాలనీకి చెందిన మైనర్ బాలుడు కార్తీక్ తండ్రి గణేష్ దినసరి కూలీగా జీవనం కొనసాగిస్తుంటాడు తల్లి సూపర్ మార్కెట్లో పనిచేస్తూ ఉంటుంది అయితే తల్లిదండ్రులు గుడికి వెళుతున్న క్రమంలో కొడుకు కార్తీక్ సినిమాకి వెళ్లడానికి డబ్బులు అడగగా తండ్రి లేవని చెప్పి గుడికి వెళ్ళిపోయారు, డబ్బులు ఇవ్వలేదని మనస్తాపంతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.

## రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతి 14 మందికి గాయాలు

**హైదరాబాద్ పెన్ పవర్:**

వివాహ వేడుకకు హాజరై తిరిగి స్వగ్రామానికి వస్తుండగా, ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సును లారీ ఢీకొన్న ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, 14 మంది గాయపడ్డారు. ఈ దుర్ఘటన చిత్తూరు జిల్లా నగరి పట్టణ సమీపంలో రాత్రి చోటుచేసుకుంది.

తిరుపతి జిల్లా వడమాలపేట మండలం సీతారామపురం గ్రామానికి చెందిన వారు, తమిళనాడు రాష్ట్రం తిరుత్తణిలో జరిగిన వివాహానికి ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. నగరి సమీపంలో బస్సు డ్రైవర్ ఒక వాహనాన్ని ఓవర్ టేక్ చేయడానికి ప్రయత్నించాడు. అదే సమయంలో పుత్తూరు నుంచి ఎదురుగా వేగంగా వస్తున్న లారీ బస్సును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సీతారామపురం గ్రామానికి చెందిన పార్థసారథి నాయుడు , రాజేంద్ర నాయుడు , తిరుపతికి చెందిన ధనుశ్ , తిరుత్తణికి చెందిన కుమార్ మృతి చెందారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నగరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ రోడ్డు ప్రమాదం కారణంగా తిరుపతి – చెన్నై జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించింది. పోలీసులు ప్రమాదానికి గురైన వాహనాలను రోడ్డు పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

## రంగారెడ్డి, మహబూబ్ నగర్ లో బ్లేడ్ బ్యాచ్ హల్ చల్

**రంగారెడ్డి పెన్ పవర్:** మణికొండలో గంజాయి బ్యాచ్ హల్ చల్ చేసిన వీడియో వెలుగులోకి వచ్చింది. గంజాయి మత్తులో పోచమ్మ కాలనీ యువకుడిని ఈ గ్యాంగ్ చితకబాదింది. ఈ ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. అయితే ఈ గ్యాంగ్ దాడి తర్వాత బైక్ వదిలి పరారైంది. పలు సార్లు పోలీసులకు ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. యువకుడి పై దాడి చేసిన గ్యాంగ్ పై రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గంజాయి బ్యాచ్ హడలెత్తున్నది. ఈ బ్యాచ్ పట్టణంలో రాత్రి అయితే చాలు ఎవరిపైనంటే వారిపై దాడులు చేస్తూ అడ్డూ అదుపు లేకుండా వ్యవహరిస్తుండడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో గంజాయి బ్యాచ్ పాలమూరు పట్టణంలోని ఓ యువకుడిపై దాడి చేసిన ఘటన మరవకముందే మరో ఘటనలో రెండురోజుల కిందటే మహబూబ్‌నగర్ టు టౌన్ పోలీసులకు చిక్కారు. రెండు రోజుల కిందట న్యూటౌన్‌లోని గం జాయి బ్యాచ్ ఒకరిపై ఒకరు పదునైన ఆయుధాలతో దా డులకు పాల్పడుతుండగా స్థానికులు అందించిన సమాచారం మేరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మహబూబ్‌నగర్ డీఎస్పీ ఆదేశాల మేరకు విచారణ చేపట్టి కేసు నమోదు చేసినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

## కిషన్ రెడ్డిపై కేసు పెట్టాలి



**హైదరాబాద్ పెన్ పవర్:**సంధ్య థియేటర్ తొక్కిసలాట సందర్భంగా రేవతి మృతి కారణమయ్యాడని హీరో అల్లు అర్జున్ మీద కేసు పెట్టారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా మరి ట్యాంక్ బండ్ వద్ద ఇద్దరి మరణానికి కారణమైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మీద సిటీ కమిషనర్ సీవీ ఆనంద్ ఎందుకు కేసు పెట్టలేదని కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్ ప్రశ్నించారు. అతని మీద కేసు పెట్టడానికి సీవీ ఆనంద్ ఎందుకు భయపడుతున్నాడని జడ్సన్ నిలదీశారు. 83 కేసులున్న క్రిమినల్ రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని పాలిస్తున్నాడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ మా తెలంగాణ ప్రజలను మోసం చేశారని తెలంగాణాలో ప్రభుత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేశాని ఆయన అన్నారు. యూత్ డిక్లరేషన్ అని యువతను మోసం చేసి, 49 మంది విద్యార్థుల చావుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి కారణం అయ్యారని బక్క జడ్సన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.

## వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలిపిన రైతులు

**హైదరాబాద్ పెన్ పవర్:**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణపురంలో భూముల పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలంటూ కేసముద్రం తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని వాటర్ ట్యాంక్ ఎక్కి రైతులు నిరసన తెలిపారు. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు పాస్ పుస్తకాలు అందజేయకుంటే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని రైతులు తెలిపారు

# ర్యాగింగ్ లో విద్యార్థి బలి




**కరీంనగర్, ఫిబ్రవరి 3, పెన్ పవర్:**ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నా...ర్యాగింగ్ భూతం వీడటం లేదు. విద్యావ్యవస్థలో కాలనుగుణంగా ఎన్నో మార్పులు వచ్చినా...ఈ ర్యాగింగ్ జాడ్యం మాత్రం వదలడం లేదు. అమాయక విద్యార్థులు ర్యాగింగ్ ఒత్తిడి తట్టుకోలేక తీవ్ర మానసిక వేదనకు గురవుతుండగా...మరికొందరు బలవన్మరణానలకు( పాల్పడుతున్నారు. కరీంనగర్‌లో ఓ పీజీ విద్యార్థిని ఈ ర్యాగింగ్ కాటుకు బలైపోయింది. కరీంనగర్( ప్రతిమ మెడికల్ కళాశాలలో పీజీ వైద్యవిద్యార్థిని ఆత్మహత్య కలకలం సృష్టిస్తోంది. తోటి విద్యార్థులు ర్యాగింగ్( చేయడం వల్లే ఆర్తీ సాహు బలవన్మరణం పాలైందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాదలోని అబిడ్స్‌కు చెందిన రాజేంద్రసాహు కుమార్తె ఆర్తీసాహు...కరీంనగర్ వైద్య కళాశాలలో పీజీ సెకండీయర్ చదవుతోంది. అయితే కొంతకాలంగా తోటివిద్యార్థులు ఆమెను ర్యాగింగ్ చేస్తున్నారని...తీవ్ర అవమానాలకు గురిచేస్తున్నారంటూ ఆణె తల్లిదండ్రుల వద్ద వాపోయింది. అయితే వారు ఆమెకు నచ్చజెప్పి కళాశాలకు పంపిస్తున్నారు. మరికొన్నిరోజులు ఆగితే చదువు పూర్తవుతుందని...ఈ సమయంలో వారితో గొడవలు వద్దని బుజ్జగించారు. అయితే జనవరి 30న హాస్టల్ రూమ్ లో ఆర్తీ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా....గమనించిన విద్యార్థులు హుటాహుటిన ఆమెను ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ కీర్తిసాహు కన్నుమూసింది.

అయితే తన కుమార్తె బలవన్మరణానికి తోటి విద్యార్థి ఆశిష్(కారణమని ఆర్తీ తండ్రి రాజేంద్రసాహు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కళాశాలలో చేరినప్పటి నుంచి ఆశిష్...ఆర్తీని ర్యాగింగ్ చేస్తున్నాడని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రెండు నెలల క్రితం అందరి ముందు చెప్పమీద కొట్టాడని ఆయన పోలీసులకు తెలిపాడు. ఈ విషయం తమతో చెబితే...మేమే సర్దుకుపొమ్మని చెప్పామని ఆయన కన్నీటిపర్యంతమయ్యాడు. రోజురోజుకు ఆశిష్ ఆగడాలు పెచ్చుమీరుతున్నాయని ఆర్తీ తమతో చెప్పేదన్నారు. జనవరి 28న తోటి వైద్య విద్యార్థులందరూ అశీష్ ఇంటికి వెళ్లగా... ఆర్తీ మాత్రం వెళ్లలేదని ఆయన వివరించారు. అందరూ వస్తే నువ్వు ఎందుకు రాలేదని ఆర్తీసాహును ఆశిష్ కోప్పడంతో...జనవరి 29న ఒంటరిగా ఆమె ఆశిష్ ఇంటికి వెళ్లిందని అక్కడ ఏం జరిగిందో తెలియదు కానీ...తిరిగి హాస్టల్‌కు వచ్చిన మరుసటి రోజే పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆర్తిసాహు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆర్తీ మరణం వెనక డాక్టర్ ఆశిష్ హస్తం ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయని...విచారణ జరిపి న్యాయం చేయాల్సిందిగా ఆయన పోలీసులనుకోరాడు. ముఖ్యంగా ఈ ర్యాగింగ్ భూతం వైద్యకళాశాలల్లోనే ఎక్కువగా ఉండటం కలకలం రేపుతోంది. కొద్దిరోజుల క్రితమే నల్గొండలోనే వైద్య కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడ్డారని ఓ జూనియర్ డాక్టర్ సహా ముగ్గురు వైద్య విద్యార్థులపై వేటుపడింది. అలాగే ఖమ్మం వైద్యకళాశాలలోనూ నూతనంగా చేరిన విద్యార్థి హెయిర్‌స్టైల్ బాగోలేదని...మరోసారి ఇలా కనిపిస్తే ఊరుకోమంటూ సీనియర్ విద్యార్థులు హెచ్చరించడం కలకలం సృష్టించింది. పాలమూరులోనూ విద్యార్థులను సీనియర్లు గోడకుర్చీ వేయించడం వంటి ఘటనలు బయపడ్డాయి. ప్రతి వైద్య కళాశాలలోనూ యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఉన్నప్పటికీ....అవి తీసుకునే చర్యలు నామమాత్రమేనని విద్యార్థులు వాపోతున్నారు. కమిటీకి ఫిర్యాదు చేసినా...చిన్నచిన్న విషయాలు పట్టించుకోవద్దని బాధితులకు హితబోధలు చేస్తున్నారు.ర్యాగింగ్‌కు పాల్పడటం క్రిమినల్ చర్య అంటూ న్యాయస్థానాలు సహా యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ హెచ్చరించినా...సీనియర్ విద్యార్థుల ఆగడాలు ఆగడంలేదు. అటు కళాశాల యాజమాన్యాలు, ప్రిన్సిపాళ్లకు సైతం ప్రత్యేక మార్గదర్శకాలు ఉన్నా...ర్యాగింగ్ భూతం విజృంభిస్తూనే ఉంది.

# వాడు..మహా కేటుగాడు

### 333 కోట్ల ఆస్తులు.. 80 కేసులు, 100 మంది గాళ్ ఫ్రెండ్స్

**హైదరాబాద్, ఫిబ్రవరి 3, పెన్ పవర్:**సైబరాబాద్ పోలీసులు ఓ దొంగను అరెస్ట్ చేశారు. ఓ మామూలు దొంగని అరెస్ట్ చేస్తే ఇంత హడావుడి అవసరం లేదు. కానీ.. వాడో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్. తనను పట్టుకునేందుకు వచ్చిన పోలీసుల మీదే కాల్పులు జరిపాడంటే.. వాడెంత నొటోరియస్ క్రిమినలో అర్థం చేసుకోవచ్చు. గచ్చిబౌలి ప్రిజమ్ పబ్ దగ్గర అరెస్ట్ చేసిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ ప్రభాకర్.. ఇప్పుడు పోలీసుల అదుపులో ఉన్నాడు. అతనిపై.. 80 కేసులున్నాయి. వాటిలో.. గ్రేటర్ పరిధిలోని 3 కమిషనరేట్లలో 16 కేసులున్నాయి. అన్నింటిలోనూ.. మోస్ట్ వాంటెడ్‌గా ఉన్నాడు.కరుడుగట్టిన నేరస్థుడు బత్తుల ప్రభాకర్ కేసులో సంచల విషయాలు బయటకొస్తున్నాయి. 333 కోట్ల రూపాయల కూడబెట్టడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు నిందితుడు ప్రభాకర్ . 100 మంది గర్ల్ ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేయడమే మరో టార్గెట్‌గా ప్రభాకర్ పెట్టుకున్నట్లు గుర్తించారు పోలీసులు. రిచ్ లైఫ్ స్టైల్ కోసమే భారీ దొంగతనాలు చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. 17 ఏళ్ల వయసు నుంచే దొంగతనాలు ప్రారంభించిన ప్రభాకర్.. త్వరలో రెండు భారీ దోపిడీలకు ప్రణాళిక వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.ప్రభాకర్ నుంచి 3 పిస్టళ్లు, 451 తూటాలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మధ్యకాలంలో అతడు ఇంజనీరింగ్ కాలేజీల్లో మాత్రమే చోరీలు చేస్తున్నట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వాంటెడ్ నేరస్తుడిగా ఉన్న బత్తుల ప్రభాకర్‌ను.. గచ్చిబౌలిలోని ప్రిజం పబ్ వద్ద పోలీసుల అతికష్టం మీద అదుపులోకి తీసుకున్నారు.నేరస్థుడు బత్తుల ప్రభాకర్‌కు బిహార్‌లో సైతం లింకులున్నట్లు తెలుస్తోంది. పిస్టోల్ కోసం.. బిహార్‌కు చెందిన అన్షు అనే వ్యక్తి ద్వారా కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. వైజాగ్ సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు ఓ ఖైదీ బత్తుల ప్రభాకర్‌ను అవమానించటంతో.. అతడిని చంపేందుకు పిస్టల్స్‌ను కొన్నట్లు పోలీసులు తెలిపారు.త్వరలో రెండు పెద్ద దోపిడీలు చేసే ప్లాన్‌లో ఉన్నాడని చెప్పారు.బత్తుల ప్రభాకర్ నేత చరిత్ర కూడా పెద్దదిగా ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీలోని పశ్చిమగోదావరి, వైజాగ్ ప్రాంతాలలో 2013 నుంచి ప్రభాకర్ చోరీలు చేస్తుండేవాడు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో 23 కేసుల్లో వాంటెడ్‌గా ఉన్నాడు. 21 చోరీల్లో రూ.2.5 కోట్లు కొల్లగొట్టాడు. జైలు నుంచి వచ్చిన తరువాత ఇంజనీరింగ్ కాలేజీల్లో మాత్రమే చోరీ చేస్తున్నాడు. గత డిసెంబర్‌లో మొయినాబాద్ పీఎస్ పరిధిలోని కేజీ ఇంజనీరింగ్ కాలేజీలో 8 లక్షలు చోరీ చేశాడని తేలింది. జనవరిలో వీజేఐటీలో 16 లక్షలు దోచుకున్నాడు అని పోలీసులు తెలిపారు.

కాగా బత్తుల ప్రభాకర్ గచ్చిబౌలి ప్రిజమ్ పబ్‌లో ఉన్నాడని తెలుసుకున్న పోలీసులు.. అతన్ని పట్టుకునేందుకు అక్కడికి వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులపైకి రెండు రౌండ్లు కాల్పులు జరిపాడు ప్రభాకర్. కాల్పుల్లో హెడ్ కానిస్టేబుల్ ఎడమ కాలికి గాయమైంది. మరో ఇద్దరు పబ్ సిబ్బంది కూడా గాయపడ్డారు. నిందితుడి దగ్గర్నుంచి 2 తుపాకులు, 23 బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు.

# ఆర్టీసీ కార్గో సేవలపై అవగాహన ర్యాలీ






**హైదరాబాద్ పెన్ పవర్:** కొత్తగూడెం పట్టణంలో కార్గో లాజిస్టిక్స్ ఏటీఎం రామారావు ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం రీజియన్ మార్కెటింగ్ టీంతో కార్గో సేవలు పైన అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి షాప్ కు వెళ్లి కార్గో సేవల వివరిస్తూ వారికి హెూమ్ డెలివరీ పాంప్లెట్లను పంచుతూ ఆటో ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం కార్గోలాజిస్టిక్స్ ఏటీఎం రామారావు మాట్లాడుతూ పట్టణ పరిసర గ్రామాల ప్రజలు ఆర్టీసీ కార్గో లాజిస్టిక్స్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాదులో హెూమ్ డెలివరీ సదుపాయం ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ హైదరాబాదులో ఉంటున్న తమ పిల్లలకు బంధువులకు ఉద్యోగస్తులకు పిండి వంటకాలు బియ్యం ఎలక్ట్రానిక్ మందులు తదితర పార్సల్స్ బుక్ చేసుకుని నేరుగా ఇంటి వద్దనే తీసుకుని అవకాశం కల్పించడం జరిగిందన్నారు. లాజిస్టిక్ సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కస్టమర్స్ ఆదరణ చాలా బాగుంది.... డిప్యూటీఆర్ ఎం(ఆపరేషన్) జీఎన్ పవిత్ర మాట్లాడుతూ 2020 సంవత్సరంలో చిన్న ప్రయత్నంగా ప్రారంభమైన కార్గో సేవలు వినియోగదారుల ఆదరణతో అభివృద్ధి జరిగిందన్నారు. మెరుగైన సేవలు అందిస్తూ దినదినాభివృద్ధి చెందుతూ వస్తుందన్నారు. ఖమ్మం రీజియన్ వ్యాప్తంగా మరిన్ని పాయింట్స్ ఏర్పాటు చేసి మరింత మెరుగైన సేవలు వినియోగదారులకు అందించాలని ఆలోచన చేస్తున్నమని చెప్పారు. కొత్తగూడెం జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. అనంతరం కొత్తగూడెం పట్టణం నుండి ఎక్కువ మొత్తంలో పార్సెల్ బుక్ చేసిన కస్టమర్లను గుర్తించి వారికి సన్మాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# ప్రజా అర్జీలను వెంటనే పరిష్కరించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్, డిఆర్వో ఏ. పద్మజ, డిఆర్డీవో సన్యాసయ్య లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజావాణికి సంబంధించి వచ్చిన ప్రతి అర్జీనీ పరిశీలన చేసి పెండింగ్ లో లేకుండా వెంటనే పరిష్కరించాలని అన్నారు.

రఘునాథపాలెం మండలం చింతగట్టు రెవెన్యూ గ్రామానికి చెందిన కే. ద్రౌపది గ్రామంలో తనకు ఒక ఎకరం 15 గుంటల వ్యవసాయ భూమి ఉందని, ఆ భూమికి రైతు భరోసా డబ్బులు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, గ్యాస్ సబ్సిడీ డబ్బులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ నందు జమ కాగా, బ్యాంకు వారు ఆ డబ్బులను రుణం క్రింద నిలిపివేయడం జరిగిందని, ఆ డబ్బులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు రాస్తూ వెంటనే పరిశీలించి సమస్య పరిష్కరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన సి. హెచ్. మట్టయ్య తనకు జారీ చేసిన సదరం సర్టిఫికెట్ లో పేరు తప్పుగా నమోదయిందని, దీని వల్ల తనకు ఫించన్ రావడం లేదని, తనకు ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరం విడిఓస్ కాలనీకి చెందిన ఎస్. ప్రసాద్ రెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సిబ్బంది నిర్లక్ష్యం వల్ల తనకు నాలుగో విడతలో రుణమాఫీ కాలేదని, రుణమాఫీ పూర్తి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సహకార అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏ. అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్ లో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**హైదరాబాద్ పెన్ పవర్:** డీజీఎం లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ సురేష్ మాట్లాడుతూ సరస్వతి దేవి ఆశీస్సులు పిల్లలందరికీ ఉండాలని కోరుకున్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని కోరుకున్నారు . విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయడం ఎంతో అవసరం అన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ప్రతి విషయాన్ని సృజనాత్మకత దృష్టితో చూడటం ఎంతో అవసరం అన్నారు. పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు అక్షరాభ్యాసాన్ని చేయించారు. విద్యార్థులకు వసంత పంచమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాండ్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు వీరే...

**హైదరాబాద్ పెన్ పవర్::** కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గ్రాండ్ టెస్ట్ విజేతల పేర్లను సోమవారం సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ మీడియాకు వెల్లడించారు. ఈ గ్రాండ్ టెస్టులో ఆరు మండలాల నుంచి 95 మంది పదవ తరగతి విద్యార్థులు గ్రాండ్ టెస్ట్ లో పాల్గొన్నట్లుగా తెలిపారు. మొదటి బహుమతి జడ్పిహెచ్ఎస్ పాలవరం మట్టపల్లి పల్లవి, రెండవ బహుమతి టి జి ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ మునగాల (నెమలిపురి కాలనీ) వల్లపు దాసు స్టాలిన్ , మూడవ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ నడిగూడెం షేక్ నజిమిన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి విజేతగా నిలిచినట్లుగా తెలిపారు. గ్రాండ్ టెస్ట్ ను విజయవంతంగా నిర్వహించిన ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రఘు మాట్లాడుతూ... త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చేతుల మీదుగా విజేత లకు బహుమతుల అందజేయనున్నట్లు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు రఘు తెలిపారు.

## కోదాడ బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో ఘనంగా వసంత పంచమి మహెూత్సవం వేడుకలు....

**హైదరాబాద్ పెన్ పవర్:** స్థానిక బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్ లో వసంత పంచమి గణనీయంగా జరిగింది. దీనిలో తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్,సహ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అక్షరమంటే నాశనం లేనిది విద్య యశస్సును,కీర్తిని పెంచుతుంది. విద్య విచక్షణనీ నేర్పుతుంది. విద్య సమాజాన్ని తీర్చుదిద్దుతుంది. అలాంటి అక్షరం మన జ్ఞానాన్ని పెంపొందించేలా దోహదం చేయాలి. అక్షరాభ్యాసం చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థికి ఆ సరస్వతీ కటాక్షం ఉండి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెజ్జంకి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. నేర్చుకున్న విద్య మన తల్లిదండ్రులకు పేరు తెచ్చేలా విద్యార్థికి కీర్తి పెంచేలా ప్రతి విద్యార్థి మంచి నడవడికతో ఉండాలని పాఠశాల వైస్ ప్రిన్సిపల్ పి ఎస్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు..

**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి. ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని చంద్రాయన్ పల్లి, చిన్న తండా, పెద్ద తండా, శ్రీరామ్ నగర్ తండాలో కాంగ్రెస్, బీజేపీ ఖాళీ అయ్యాయి. బీఆర్ఎస్ సీనియర్ నేత ప్రత్యనాయక్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ లో భారీ చేరికలు జరిగాయి. 40 సంవత్సరాలు బీజేపీ, కాంగ్రెస్ లో పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు బీఆర్ఎస్ లో చేరారు.

## సర్పంచ్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసే అవకాశం



**హైదరాబాద్ పెన్ పవర్:** సర్పంచ్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని మంత్రి పొంగులేటి అన్నారు. స్థానికులు ఎన్నికలు రాబోతున్నాయని, జాగ్రత్తగా ఉండాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు. వైరా మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలతో మంత్రి పొంగులేటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడారు. ఈ నెల 15 లోపు సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ కు అవకాశం రానుందని తెలియజేశారు. ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## పేద విద్యార్థికి వాకర్స్ అసోసియేషన్ చేయూత



**హుజురాబాద్ పెన్ పవర్::** హుజురాబాద్ పట్టణం గాంధీనగర్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన తండ్రీ లేని కుమారి భానోతు వేద రాజర్షి తల్లి శ్రీదేవి, కుమార్తె వేద రాజర్షి అమ్మాయి కష్టపడి చదివి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నందు ఫ్రీ సీటు సంపాదించడం అభినందనీయం, కాని.. కనీసం ప్రభుత్వానికి కట్టే ఫీజూ, బుక్స్ కొనే తాహతు కూడ లేని కారణంగా వచ్చిన సీటు చేజారిపోయే అవకాశం ఉందని ఆ విద్యార్థి బాధపడుతున్న తరుణంలో స్థానిక 29వ వార్డు మాజీ కౌన్సిలర్ ముక్క రమేష్ ఈ సమస్యను మానవతామూర్తులు అయిన హుజురాబాద్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు తెలపడంతో వారు హక్కున చేర్చుకుని మొత్తం ఫీజూ బుక్స్ కొరకు 25 వేలు అవసరం ఉంది కనుక వాకర్ సభ్యుల దృష్టి తీసుకువెళ్లారు. దీంతో సహృదయులు మానవతావాది మంచి మనసు గల వ్యక్తి అయిన వర్ధినేని రవీందర్ రావు క్రషర్ యజమాని పెద్ద మనసు చేసుకొని, ఈ రోజు వాకింగ్ హైస్కూల్ మైదానంలో అప్పటికప్పుడు స్పందించి 8 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం వల్ల పలువురు ఆయనను అభినందించారు. అలాగే వాకర్ అధ్యక్షుడు గోవర్ధన్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి ఎం.డి. మతిన్ 2వేలు వేద రాజర్షికీ అందించారు. అలాగే ఐజెల్ అశోక్ 2000 రూపాయలు, డాక్టర్ నాగలింగం ?1500, పలువురు వాకర్స్ సభ్యులు మరో 20 మంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆమె చదువుకు అవసరమైన 25 వేల రూపాయలను సమకూర్చి అందజేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

దయామయులు ఎవరైన దాతలు వుంటే పెద్దమనసు చేసుకొని ఆర్థిక సహాయం చేయాలని వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ బృందం విజ్ఞప్తి చేశారు.

# విష్ణుమూర్తి తల్లి మంగాయమ్మ సేవలు చిరస్మరణీయం





**హైదరాబాద్ పెన్ పవర్:** అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బతి విష్ణుమూర్తి తల్లి సబ్బతి మంగా యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తోపాటు వర్ధన్న పేట శాసనసభ్యులు గడ్డం వివేక్, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, ప్రముఖ జాతీయ అంబేద్క రిస్ట్ దిగంబర్ తదితరులు సందర్శించి నివాళులు అర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహిస్తున్న సబ్బతి విష్ణుమూర్తి తనకు అత్యంత సన్నిహితులని ఆయన తల్లి మృతి చెందడం బాధాకరమన్నారు. అన్ని ప్రేమలలోకి అమ్మ ప్రేమ నిస్వార్థమైనదని నిష్కపటమైనదని త్యాగపూరితమైనదని పేర్కొన్నారు. దేవుని ప్రేమలోనైనా తారతమ్యాలు ఉండవచ్చు గాని అమ్మ ప్రేమలో పక్షపాతం ఉండదనిఅటువంటి నిస్వార్థమైన నిష్కపటమైన త్యాగపూరితమైన ప్రేమను తన కుటుంబ సభ్యులకు పంచడం జరిగిందన్నారు. దివంగత సబ్బతి మంగాయమ్మ మహిళ లోకానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మంగాయమ్మ కొన్ని విలువలతో జీవించిన గొప్ప మాతృమూర్తి అని కొనియాడారు. సమాజ హితానికి తోడ్పడే వారిగా తీర్చిదిద్దడంలో మంగాయమ్మ కృషి ఎంతో ప్రశంసనీయమైనదని అందువలననే విష్ణుమూర్తి డైనమిక్ పోలీస్ అధికారిగా ఎదగడం జరిగిందన్నారు. కన్నతల్లి రుణాన్ని తీర్చుకోవడానికి ఆమె వ్యాధిగ్రస్తురాలు అయినప్పటికీ రెండు సంవత్సరాల నుండి కుమారులు విష్ణుమూర్తి, శివ మూర్తి ఇద్దరు ఆమెను కంటికి రెప్పలా కాపాడుతూ వైద్యాన్ని అందిస్తూ రెండు సంవత్సరాలు ప్రయాసపడ్డారని ఇది ఎంతో గొప్ప తల్లికి అందించే సేవ అని పేర్కొన్నారు.

ఈ ఆత్మీయ నివాళి కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తో పాటు మాల మహానాడు రాష్ట్ర నాయకులు మాజీ జడ్పిటిసి సభ్యులు గిడ్ల పరంజ్యోతి రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పరి నవతన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, అంతోటి పాల్, కుటుంబ సభ్యులు విష్ణుమూర్తి, శివమూర్తి, సుమిత్ర దేవి, కౌసల్యాదేవి, అల్లుడు అభ్యుదయ వాది ఆంగ్లభాష ప్రావీణ్యుడు మంచాల స్వామి, ఇతర కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా ప్రముఖ జాతీయ అంబేద్కరిస్ట్ దిగంబర్రాష్ట్ర నాయకులు రాజశేఖర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జె బి శౌరి, సింగరేణి ఏజీఎం గోనె శ్రీకాంత్, మాల మహానాడు జిల్లా నాయకులు తుంపురి శివ, ఆర్ దేవయ్య, గుడివాడ రాము, ప్రముఖ బుద్ధిష్ట్ యోగ మాస్టర్ కొచ్చర్ల కమలారాణి,

మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికల పుష్పలత , ప్రధాన కార్యదర్శి కల్పన, జిల్లా మహిళా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన, పాల్వంచ మాల మహానాడు నాయకులు కాల్వ దేవదాస్, అంబేద్కర్, మహేష్, స్థానిక దళిత సంఘాల నాయకులు మోదుగు ప్రభాకర్ మోదుగు జోగారావు,

స్థానిక మాల మహానాడు నాయకులు ప్రభాకర్ రామారావు, ఇల్లంగి తిరుపతి, ప్రతాప్, కమలాకర్, వెంకటేశ్వర్లు

స్థానిక పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాత్రికేయ సోదరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ తెలుగు రిటైర్డ్ లెక్చరర్ ఎస్సీ మహిళ దాస్యం రూత్ వేరికి చెందిన 400 గజాల స్థలాన్ని ఆక్రమించి అక్రమంగా ఎటువంటి పంచాయతీ అనుమతులు లేకుండా పెద్ద షెడ్డు నిర్మాణం చేయడం జరిగిందని ఆ షెడ్డును వెంటనే కూల్చివేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మెడికల్ కళాశాలలో ప్రైవేటు ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలి షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ హాస్టల్లో డిస్సిన్ కమిటీ ఫుడ్ కమిటీ హాస్టల్ మెస్ కమిటీ గేమ్స్ కమిటీ లను ఏర్పాటు చేయాలని సర్కులర్ ఉన్న జిల్లా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు వెంటనే కమిటీలు వేయాలి అంబేద్కర్ భవన్ కమిటీ ఎమ్మెల్యే సమక్షంలో ఏర్పాటుచేసి వెంటనే అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ని వాడుకలోకి తీసుకురావాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ లో కలెక్టర్ కి వినతి పత్రాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మాట్లాడుతూ రిటైర్డ్ లెక్చరర్ శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్ దాస్యం రూత్ మేరీ 400 గజాల స్థలం భూమిని ఒక వ్యక్తి ఆక్రమించుకొని షెడ్డు కట్టడం జరిగిందని తెలిపారు.

ప్రవేట్ ఏజెన్సీ యాజమాన్యం మొట్టమొదటిగా మెడికల్ కళాశాలలో 32 పోస్టులు అందులో రెండు పోస్టులు మాత్రమే కలెక్టర్ అనుదీప్ నింపడం జరిగిందని మిగతా 30 పోస్టులు మొదటి విడత అదేవిధంగా రెండో విడతలో 49 పోస్టులలో మొత్తం 49 పోస్టులు ఏజెన్సీ యాజమాన్యం అక్రమ పద్ధతుల్లో ఒక్కొక్క పోస్టును మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు అమ్ముకున్నారని దీనిపై తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం నేషనల్ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అర్హతలు లేవని 25 మందిని ఎటువంటి అర్హతలు లేవు అని ఉద్యోగంలో నుండి తీసివేసినారని మళ్ళీ వారిని దొడ్డిదారిన రాజకీయ నాయకుల పలుకుబడితో ఉద్యోగాల్లోకి తీసుకొని మళ్లీ యదేచ్ఛగా ఉద్యోగాలు చేస్తున్నారని అన్నారు.

పోస్టులు అమ్ముకుంటున్నారని వెంటనే ప్రైవేట్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని ఏజెన్సీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మచారి హరి సింగ్ బాలు తదితరులు పాల్గొన్నారు.